థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్

శిక్షకునికి ఉపదేశము

ఉచిత మాన్యతపొందిన బైబిలు తర్ఫీదు ద్వారా ఇతరులను పరిచర్య నిమిత్తము సిద్ధపరచుటలో సంఘములను మరియు ప్రపంచవ్యాప్త స్థానిక నాయకులను బలపరచుటకు థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ ఉనికిలో ఉన్నది.

థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ *అంటే* ఏమిటి?

ఇరవై సంవత్సరముల కంటే ఎక్కువ కాలము నుండి రిచర్డ్ ప్రాట్ మరియు *థర్డ్ మిలీనియం పరిచర్యలు* ఇంచుమించు బైబిలు కళాశాలలన్నీ తమ బైబిలు మరియు వేదాంతశాస్త్ర విభాగములలో అందించు అంశములపై నాణ్యతగల మల్టీమీడియా పాఠములను "బైబిలు విద్య, లోకము కొరకు, ఉచితముగా" సిద్ధపరచుచున్నాయి. ఈ మల్టీమీడియా పాఠములు అనేక భాషలలోనికి అనువదించబడి దేవుని వాక్యమును ఉత్తమమైన రీతిలో తెలుసుకోవాలని ఆశ కలిగినవారికి ఉచితముగా ఇవ్వబడుచున్నాయి. ఆకార రూపములో, ఈ పాఠ్యక్రమములు ఏ ఇతర పాఠముల మీద కూడా ఆధారపడకుండా వ్యక్తిగతముగా సిద్ధపరచబడినవి. దీని మూలముగా ఈ పాఠ్యక్రమములు పలు సంస్కృతులు మరియు సందర్భములలోని విభిన్నమైన అవసరతలను తీర్చునట్లు సిద్ధపరచబడినవి.

*ది **థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్*** ఒక క్రొత్త విషయమును పరిచయం చేస్తుంది. విద్యార్థులు మరియు శిక్షకులు తమ అధ్యయన సమూహ వాతావరణములలో మరింత స్థిరమైన అనుభవమును పొందుకొనుటకుగాను ఈ పాఠ్యక్రమములను కోర్సుల రూపములలో జతపరచుట ద్వారా ఆకారమును మరియు రూపమును అందిస్తుంది. పాఠ్యక్రమము యొక్క సంపూర్ణ దిశను మూడు సర్టిఫికేట్ డిగ్రీల రూపములో అమర్చుట ద్వారా తగిన నిర్మాణమును కూడా ***థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్*** కలిగియుంటుంది. ప్రతి సర్టిఫికేట్ లో వారపు లేక తరచు అధ్యయన కార్యక్రమాలు ఉంటాయి, మరియు ఈ మూడింటిని పూర్తి చేసినవారికి డిప్లొమా లభిస్తుంది. మరియు దీనిని సఫలము చేయుటకు శిక్షకులైన మీరు ప్రధానమైన భూమికను పోషిస్తారు.

ఒక విద్యార్థి జీవితములో ఇన్స్టిట్యూట్ యొక్క లక్ష్యము మూడింతలుగా ఉన్నది. మొదటిగా, వారు పాఠములను అర్థము చేసుకొని సమీకృతము చేసుకోవాలని. రెండవదిగా, వారు పాఠములను తమ ప్రస్తుత నిజ జీవిత పరిచర్య అనుభవములకు అనువర్తించుకోవాలని. మరియు మూడవదిగా, పాఠములు దేవునితో వారి సంబంధమును బలపరచి, ఆయనలో లోతైన ఎదుగులకు దారితీయాలని.

శిక్షకునిగా మీ భూమిక ఏమిటి?

శిక్షకునిగా, మీ విద్యార్థుల యొక్క సాఫల్యతలో మీ భూమిక చాలా కీలకమైనది. మీరు ఇతరులను ఈ పాఠములలో నుండి నడిపిస్తారు. అనేక విధాలుగా, మీరు ఒక సహాయకుని పాత్రను పోషిస్తారు. వీడియో పాఠములు బోధిస్తాయి, క్విజ్లు మరియు పరీక్ష సమీక్షిస్తాయి, మరియు చర్చా గైడులు వారు నేర్చుకొనినవాటిని క్రమరూపములో అమర్చుటకు విద్యార్థులకు నేర్పుతాయి. ప్రతి ఒక్కరిని సరియైన దారిలో ఉంచుట, ప్రతి కోర్సు కొరకు ఇవ్వబడిన పాఠములు మీ నేపథ్యములో, ముఖ్యముగా ఇన్స్టిట్యూట్ గుర్తింపులు (పరిచర్య మరియు జీవన నైపుణ్యతలు) దృష్ట్యా పూర్తిగా ఉపయోగించబడునట్లు చూచుకొనుట మీ బాధ్యత అయ్యున్నది. శిక్షకుని యొక్క భూమిక మరియు ఇన్స్టిట్యూట్ యొక్క ధ్యేయమును గూర్చి మరి ఎక్కువగా నేర్చుకొనుటకు, "థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ యొక్క నియమములు" అను పత్రమును చూడండి.

మీరు ఎవరిని సమకూర్చాలి?

మీ సమూహము కొరకు మీరు సమకూర్చు ప్రజలు మీ మీద ఆధారపడియుంటారు. వారు సమర్పణ కలిగి, నేర్చుకొనుటకు ఆశగలవారిగా ఉండునట్లు చూచుకోండి. ఇలాంటి ఒక అధ్యయనమును చేయుటకు వారి యొద్ద కావలసినంత సమయము మరియు బలము ఉండునట్లు చూచుకోండి. సరియైన కారణముల కొరకు వారు మీతో కలుస్తున్నారో లేదో చూచుకోండి. తరువాత, మీకు తోచినవారిని మీరు చేర్చుకోవచ్చు.

వెర్షన్ 2.1

అయినప్పటికీ, ఇన్స్టిట్యూట్ పాఠ్యక్రమములలో మేము చేర్చిన పాఠములు విద్య అందని కాపరులు మరియు సంఘ నాయకులు, అలాగే కాపరులు/తర్ఫీదు పొందుతున్న నాయకులను దృష్టిలో పెట్టుకొని చేయుట జరిగింది. ఇన్స్టిట్యూట్ బ్యాడ్జిలు లేక గుర్తింపులు (వీటిని గూర్చి క్రింద వివరించబడింది) కాపరులు/నాయకులు తమ పరిచర్యలలో మరియు తమ వ్యక్తిగత జీవితములలో ఎదుర్కొను అవసరతలను దృష్టిలో ఉంచుకొని రూపొందించుట జరిగింది. ఈ విషయములు ఇతరులకు సహాయకరముగా ఉండవు అని దీని అర్థము కాదు. కాని సంఘములో పరిచర్య చేయుచున్నవారు లేక పరిచర్యలో భూమికలు కలిగియున్నవారికి ఇవి స్పష్టముగా సహాయకరముగా ఉంటాయి.

గుర్తుంచుకోండి, విద్యార్థులు వారమునకు సుమారుగా మూడు నుండి ఐదు గంటలు వ్యక్తిగత అధ్యయనము కొరకు మరియు వారానికి ఒక గంటన్నర పాటు మీతో కలిసి వారి సమూహములో అధ్యయనము చేయాలని మేము ఆశిస్తాము. మీరు వారానికి ఒకసారి కలవాలని కోరితే, ఈ కోర్సు 7 నుండి 11 వారముల పాటు కొనసాగుతుంది. మరియు ప్రతి ***సర్టిఫికేట్*** లో ***నాలుగు లేక ఐదు కోర్సులు*** ఉంటాయి. మీ సమూహములో విద్యార్థులను చేర్చుటకు

ముందు, ఎంత సమయము మరియు శ్రమ అవసరమైయున్నది మరియు మీరు ఎంత తరచుగా కలుసుకోవాలో ఆరంభములోనే వారికి తెలియజేయుట ప్రాముఖ్యమైయున్నది.

చివరిగా, కలిసి అధ్యయనము చేయుటకు మీరు ఎప్పుడు సమూహములను సిద్ధపరచుచున్నారో పరిగణించుటకు సమూహము యొక్క పరిమాణము ప్రాముఖ్యమైయున్నది. ఒక శిక్షకునిగా, ఈ విద్యార్థుల యొక్క పురోగతిని మీరు సమీక్షిస్తారు మరియు ప్రతివారము వారిని సంభాషణలోనికి నడిపిస్తారు. అనేకమందికి, 5-6 మంది కంటే పెద్ద గుంపును కలిగియుండుట కష్టము అనిపిస్తుంది. కొందరు 12-15 మంది ఉన్న పెద్ద సమూహమును కూడా కలిగియుంటారు, కాని చర్చా సమయము కొరకు చర్చా నాయకులను నిర్ణయించి ఆ సమూహములను చిన్న చిన్న భాగములుగా విభాగించమని నేను వారిని ప్రోత్సహిస్తాను. అదే సమయములో, మీ సమూహములో ఒకే ఒక్క విద్యార్థి ఉంటే, దానిని ఆపవద్దు.

ఎంత తరచుగా మీరు కలుసుకోవాలి?

మీరు మాడ్యుల్ లోని విషయములను చర్చించుటకు వారానికి ఒకసారి కలుసుకోవాలని మేము ప్రతిపాదిస్తాము. ప్రతి మాడ్యుల్ లోని పాఠమును అర్థము చేసుకొని అనువర్తించుటకు ఇది ఉత్తమమైన రీతిలో ఉపయోగపడుతుంది. అలాగే ప్రతి నేపథ్యములోను ఇది ఎల్లప్పుడూ సాధ్యపడదు అని మేము అర్థము చేసుకుంటాము. ఇంతకు ముందు ప్రస్తావించబడినట్లు, మీరు ఎంత తరచుగా కలుసుకుంటారో నిర్ణయించుకొనుటకు మీకు స్వాతంత్ర్యము ఉన్నది.

3 సర్టిఫికేట్లు = 1 డిప్లొమా

థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ ప్రస్తుతము మూడు విభిన్నమైన సర్టిఫికేట్ కార్యక్రమములను అందిస్తుంది, వీటిని పూర్తి చేసినప్పుడు, మీరు ఇన్స్టిట్యూట్ యొక్క ***డిప్లొమా ఇన్ క్రిస్టియన్ మినిస్ట్రీ*** పట్టాను పొందుకుంటారు. వీటిలో మొదటిదానిని ***ఫౌండేషన్స్ సర్టిఫికేట్*** అంటారు. ఈ నాలుగు-కోర్సుల సర్టిఫికేట్ బైబిలు మరియు వేదాంతశాస్త్రముపై స్థిరమైన పునాదిని స్థిరపరుస్తుంది మరియు సమూహములన్నీ ఇక్కడి నుండే ఆరంభించవలసియున్నది. ఇది పూర్తి అయిన వెంటనే, సమూహములు అయితే *సర్టిఫికేట్ ఇన్ బిబ్లికల్ స్టడీస్, సర్టిఫికేట్ ఇన్ థియోలాజికల్ స్టడీస్,* లేక ఒకేసారి రెండింటిని నేర్చుకొనవచ్చు. ప్రతి కోర్సు మధ్య విరామములను మీరు నిర్ణయించిన యెడల, ప్రతి సర్టిఫికేట్ కొరకు సుమారుగా ఒక సంవత్సరము పట్టు విధముగా ఇది రూపొందించబడింది. దీనిని అయితే త్వరగా చేయవచ్చు లేక ఎక్కువ సమయము పట్టవచ్చు, ఇది మీరు మరియు మీ విద్యార్థులు తీసుకొను నిర్ణయము మీద ఆధారపడియుంటుంది.

సర్టిఫికేట్ ఇన్ బిబ్లికల్ స్టడీస్ థర్డ్ మిల్ లో మిగిలియున్న పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన కోర్సులను గూర్చి మాట్లాడుతుంది, అలాగే ***సర్టిఫికేట్ ఇన్ థియోలాజికల్ స్టడీస్*** థర్డ్ మిల్ లోని మిగిలియున్న వేదాంతశాస్త్ర కోర్సులను గూర్చి మాట్లాడుతుంది. మీరు మిగిలియున్న బైబిలు కోర్సులను అధ్యయనం చేసినా, లేక వేదాంతశాస్త్ర కోర్సులన్నిటిని అధ్యయనం చేసినా, లేక రెంటిని మార్చి మార్చి అధ్యయనం చేసినా, శిక్షకునిగా ఇది మీ నిర్ణయమైయున్నది. నాలుగు కోర్సుల ***ఫౌండేషన్ సర్టిఫికేట్*** కు భిన్నముగా, బైబిలు మరియు వేదాంతశాస్త్ర సర్టిఫికేట్ రెంటిలో ఐదు కోర్సులు ఉంటాయి.

థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ కోర్సు రూపరచన

థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ కోర్సులు, థర్డ్ మిల్ పాఠ్యక్రమములు మరియు అధ్యయన గైడులు, చర్చా గైడులు, మరియు ఇన్స్టిట్యూట్ బ్యాడ్జిలు లేక గుర్తింపులు (పరిచర్య మరియు జీవిత నైపుణ్యతలు) వంటి అదనపు పత్రముల యొక్క కలయిక అయ్యున్నది. కోర్సులలో కోర్సు గైడులు, వారపు క్విజ్లు మరియు చివరి పరీక్ష కూడా ఉంటాయి. థర్డ్ మిల్ పాఠ్యక్రమములను 7-11 వారముల కోర్సుగా స్థిరపరచుటకు చేయబడుచున్న ప్రయత్నములో, ప్రతి కోర్సులోను మేము 1-3 పాఠ్యక్రమములను చేర్చాము. ఉదాహరణకు, థియోలాజికల్ ఫౌండేషన్స్ కోర్సులో *అపొస్తలుల విశ్వాస ప్రమాణము* మరియు *మీ వేదాంతశాస్త్రమును కట్టుట* అను రెండు కోర్సులు ఉన్నాయి. ఇలా చేయుట ద్వారా, వీడియో పాఠము మరియు *థియోలాజికల్ ఫౌండేషన్స్* మాడ్యుల్ 7 యొక్క పత్రములోని విషయములు *మీ వేదాంతశాస్త్రమును కట్టుట* యొక్క మొదటి పాఠములోని విషయములు ఒకటే అయ్యున్నవి అని మీరు గుర్తిస్తారు. **ప్రతి విధమైన సందిగ్ధతను నివారించుటకు, ఈ వివరములను మీ విద్యార్థులకు అందించుట చాలా ప్రాముఖ్యమైయున్నది.**

ఆన్లైన్ తరగతిగది మరియు ఆఫ్ లైన్ మైక్రో ఎస్ డి కార్డు

థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ ను ఉపయోగించుట కొరకు ఉత్తమమైన మార్గములలో ఒకటి ఆన్లైన్ తరగతిగది institute.thirdmill.org. ఇక్కడ విద్యార్థులు ఒక ఎకౌంటు క్రియేట్ చేసుకొని, కోర్సులలో చేరి, పాఠములను నేర్చుకుంటారు, క్విజ్లకు జవాబులు ఇస్తారు, కావలసిన పత్రములను డౌన్లోడ్ చేసుకుంటారు. మరియు ఇక్కడే మీరు వారి పురోగతిని సమీక్షించగలరు. ఇంటర్నెట్ అందుబాటులో లేకుండా "ఆఫ్ లైన్" వెర్షన్ లో చదవాలని ఆశించు విద్యార్థుల సమూహములకు బోధించుటకు కావలసిన వనరులన్నీ కూడా మీరు ఇక్కడ పొందవచ్చు. పూర్తి పాఠములన్నీ ఇంటర్నెట్ లేని సందర్భముల కొరకు, మైక్రో ఎస్ డి కార్డుల రూపములో మరియు ముద్రించబడిన ప్రతుల రూపములో కూడా అందుబాటులో ఉంటాయి. ఆఫ్ లైన్ మైక్రో ఎస్ డి కార్డు పొందుకొనుట కొరకు ఫారంను ఈ వెబ్సైటులో నింపండి thirdmill.org/request.

ప్రతి కోర్సులోని మూలకాలు

- **కోర్సు గైడు**
- **ఇన్స్టిట్యూట్ బ్యాడ్జి లేక గుర్తింపు**
- **7-10 మాడ్యుల్స్**
- **చివరి పరీక్ష**

కోర్సు గైడు

థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ లోని ప్రతి కోర్సులో ఒక కోర్సు గైడు ఉంటుంది. ఈ పత్రమును మీరు కోర్సు పేజీ యొక్క పైభాగములో మరియు మైక్రో ఎస్ డి కార్డు మీద చూడవచ్చు. ఈ కోర్సు యొక్క విషయములు మరియు ఉద్దేశ్యమును గూర్చిన మౌలిక సమాచారము దీనిలో ఉంటుంది. విశేషముగా, దీనిలో కోర్సు వివరణ, కోర్సు యొక్క లక్ష్యములు మరియు ఉద్దేశ్యములు, మాడ్యుల్ పట్టిక, కోర్సులోని మూలకముల యొక్క వివరణ, గ్రేడింగ్ సమాచారము మరియు పాఠములను వ్రాసిన అధ్యాపకులు/కాపరుల యొక్క పట్టిక ఉంటాయి.

ఇన్స్టిట్యూట్ బ్యాడ్జిలు లేక గుర్తింపులు (పరిచర్య మరియు జీవిత నైపుణ్యతలు)

థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్ యొక్క విశేషమైన లక్షణములలో ఒకటి ప్రతి కోర్సుకు సంబంధించిన పరిచర్య గుర్తింపుల విషయములో మీ సమూహము చేయు పని. ప్రతి కోర్సుకు ఇవ్వబడిన గుర్తింపును గూర్చి మరియు ఒక గుర్తింపు ఇవ్వబడుటకు ముందు చేయవలసిన పనులను గూర్చి సూచనలు ఇవ్వబడినవి. ప్రతి గుర్తింపు పత్రములో నాలుగు మూలకములు ఉంటాయి: ఆరంభ వచనము/గుర్తింపు అంశమును వర్ణించు పేరా, గుర్తుంపులోని భాగములు, చర్చా అంశములు, మరియు కార్యము చేయుటకు పిలుపు. కోర్సులోని తదుపరి భాగములోనికి వెళ్లుటకు ముందు ప్రతి కోర్సు యొక్క ఆరంభములో చర్చాంశములలో ఇవ్వబడిన విషయములను పరిగణించుటకు కొంత సమయమును మీరు కేటాయిస్తారు అని మేము ఆశించుచున్నాము.

గుర్తింపు కార్యము, చర్చ మరియు కార్యములు చేయుటకు పిలుపు రెండు, కోర్సు యొక్క *సంపూర్ణ ఏడు నుండి పదకొండు వారముల* కాలవ్యవధిలో, లేక మీరు కూడుకున్నంత వరకు మీ సమూహము యొక్క సాధారణ సంభాషణలలో తరచుగా చేయవలసియుంటుంది. తర్ఫీదుదారునిగా మీరు, గుర్తింపు కార్యమును చేయుటకు మరియు బ్యాడ్జి లేక గుర్తింపు అర్హతలను పూర్తి చేసిన తరువాత చివరి ముద్రను ఇచ్చుటకు గుర్తింపు అంశముపై మీరు

కలిగియున్న అవగాహనను ఉపయోగిస్తారు. గుర్తింపులలో *బోధన, నాయకత్వము, సంఘ జీవితము, ప్రార్థన, సువార్త పరిచర్య, భక్తి జీవితము,* మొదలగు అంశములు భాగమైయుంటాయి.

ప్రతి మాడ్యుల్ యొక్క మూలకములు

1. **వీడియో పాఠములు/ప్రతులు/ఆడియో**
2. **అధ్యయన గైడులు**
3. **క్విజ్లు**
4. **చర్చా గైడులు/అధ్యయన సమాజములో సమయము**

1. వీడియో పాఠములు/ ప్రతులు/ ఆడియోలు

ఇవ్వబడిన విషయములు మరియు ఆ విషయములు నేర్పబడు విధానము ప్రతి పాఠ్యక్రమమునకు కేంద్రమైయున్నది. ***థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్*** ద్వారా ***థర్డ్ మిల్ ఇన్స్టిట్యూట్*** కు ఉత్తమమైన మల్టీమీడియా బైబిలు పాఠ్యక్రమములు అందుబాటులో ఉన్నాయి. ప్రతి వారము విద్యార్థులు అవార్డు-పొందిన గ్రాఫిక్స్, ప్రపంచవ్యాప్తముగా ఉన్న కాపరులు మరియు అధ్యాపకుల యొక్క ఇంటర్వ్యూలు, మరియు స్థిరమైన బైబిలు బోధనలు కలిగియున్న పాఠములను చూస్తారు, చదువుతారు, లేక వింటారు.

2. అధ్యయన గైడులు

థర్డ్ మిల్***పాఠములు*** స్పష్టమైన మరియు అర్థమగు రీతిలో వ్రాయబడియున్నప్పటికీ, వాటిలో కొన్నిసార్లు అర్థము చేసుకొనుటకు కష్టమైన అంశములు కూడా ఉన్నాయి. అదే సమయములో, ఒకే పాఠములో చాలా సమాచారము ఉండవచ్చు, మరియు అనేక సందర్భములలో అధ్యాపకుడు వాటిని తరగతిగదిలో పూర్తిచేయలేకపోవచ్చు. విద్యార్థులు ఉద్దేశ్యపూర్వకముగాను, క్రమముగాను విషయములను అధ్యయనము చేయుటలో సహాయపడుటకుగాను, ప్రతి మాడ్యుల్ కొరకు మేము అధ్యయన గైడులను అందించాము. ప్రతి అధ్యయన గైడు ప్రతి మాడ్యుల్ లో ఉన్న ముఖ్య విభాగముల దృష్ట్యా టైం కోడ్ల రూపములో విభాగించబడియున్నది. భాగములో రెండు ప్రాముఖ్యమైన విషయములు ఉంటాయి: **నోట్స్ తీసుకొనుటకు ఆకారము** మరియు **సమీక్ష ప్రశ్నలు.** వీడియో పాఠములను చూస్తూ విద్యార్థులు నోట్స్ తీసుకొనుటకు ఆకారమును ఉపయోగించి, మాడ్యుల్ క్విజ్ కొరకు

సిద్ధపడుటకు **సమీక్ష ప్రశ్నలకు** జవాబులను ఇవ్వాలి. ఒక శిక్షకునిగా, ప్రతి వారము విద్యార్థులు అధ్యయన గైడులను చదువుచుండగా ఈ అంశములను ధ్యానించునట్లు చూడండి.

3. క్విజ్లు

ప్రతి మాడ్యుల్ లోను క్విజ్ ఉంటుంది మరియు దానిలో బహుళ సమాధాన ప్రశ్నలు, తప్పు/ఒప్పులు, మరియు జతపరచు ప్రశ్నలు ఉంటాయి. విద్యార్థి ఒకసారి వీడియో చూసి, నోట్స్ తీసుకొని, విషయములను చదివిన తరువాత, వారు క్విజ్ తీసుకొనవలసియున్నది, మరియు దీని కొరకు 20 నిమిషాలు కేటాయించబడినది (ఒకొక్క ప్రశ్నకు ఒక నిమిషం). పాస్ మార్కులను సంపాదించుటకు మరియు క్విజ్ "పూర్తైనది" అని గురుతు పెట్టుటకు, వారు 80% కంటే ఎక్కువ మార్కులను సంపాదించాలి. ఒకవేళ విద్యార్థి కనీసం 80% సంపాదించకపోతే, వారు మరొకసారి క్విజ్ వ్రాయవచ్చుగాని, దానికి ముందు కనీసం ఒక గంటసేపు అయినా వేచియుండాలి. ఆ గంట సమయము విద్యార్థులు చదువుటలో గడపాలని మేము ప్రతిపాదిస్తాము. వారు పాస్ మార్కులు సంపాదించు వరకు ఎన్నిసార్లైనా ప్రయత్నించవచ్చు.

ఒక శిక్షకునిగా తుదకు ఇది మీ నిర్ణయమే అయినప్పటికీ, విద్యార్థులు తగిన రీతిలో చదువునట్లు మరియు వారపు/తరచు చర్చా సభలకు హాజరగుటకు ముందు క్విజ్ లో పాస్ మార్కులు పొందునట్లు చూడాలని మేము మిమ్మును ప్రోత్సహించుచున్నాము. దీని ద్వారా కొంత మట్టుకైనా, ఆ వారము యొక్క కోర్సు విషయములను వారు అర్థము చేసుకొని, వారి సమూహముతో వాటిని గూర్చి మాట్లాడుటకు వారు సిద్ధపడతారు.

4. చర్చా గైడులు/అధ్యయన సమాజములో సమయము

ఇప్పటి వరకు, "అందరు సరియైన దారిలో ఉన్నారో లేదో చూచుట తప్పితే, ఒక *శిక్షకునిగా* నాకు పెద్ద పని లేదు..." మీరు ఇలా అనుకొనుచుండవచ్చు. దీనిని మేము అర్థము చేసుకోగలము. విద్యకు సంబంధించిన విషయములన్నీ వీడియోలలో మరియు క్విజ్ లలో ఇవ్వబడినవి. అయితే ***థర్డ్ మిల్*** మీరు పాలుపంచుకొనుచున్న చర్చా సమూహములలో జరుగు ముఖాముఖి సంభాషణలకు ఎంతో విలువను ఇస్తుంది. ప్రతి మాడ్యుల్ లో, విద్యార్థులు అప్పుడే చదివిన పాఠముల దృష్ట్యా మీ సమూహములో సంభాషించుటకు ఉపయోగపడు ***చర్చా గైడులను*** మేము చేర్చాము. మరియు నిస్సందేహముగా, ఈ సంభాషణలలోనే విద్యార్థులు పాఠములలో నేర్చుకున్న విషయముల మీద పట్టును సంపాదిస్తారు మరియు పరిచర్యలోను, దేవునితో వారి అనుబంధములోను వారు అనువర్తించవలసిన విషయములను నేర్చుకుంటారు.

ప్రతి చర్చా గైడులో రెండు మూలకములు ఉన్నాయి: మొదటి పేజీలోని **చర్చా ప్రశ్నలు** మరియు రెండవ పేజీలో సమీక్ష వ్యాఖ్య మరియు ప్రశ్నలతో కూడిన **సందర్భ పరిశీలన.** ఒక శిక్షకునిగా, ఒక చర్చను ముందుకు కొనసాగించుటకు చర్చా గైడులో మీకు నచ్చిన విషయములను ఉపయోగించుటకు మీకు **సంపూర్ణ స్వాతంత్ర్యము**

ఉన్నది, మరియు ఇది ఒక **గంట గంటన్నరపాటు** జరుతుంది. అవసరతలు, సాంస్కృతిక సందర్భము, మరియు సమూహము యొక్క పరిమాణము ఆధారముగా ఇది మారవచ్చు. కొన్ని వారములు మీరు ఒక చర్చా ప్రశ్నను మరియు సందర్భ పరిశీలనను ఉపయోగించవచ్చు. కొన్ని వారములు మీరు కొన్ని చర్చా ప్రశ్నలను మాత్రమే ఉపయోగించవచ్చు. మరికొన్ని వారములు మీరు అన్నీ ఉపయోగించవచ్చు. పాఠములలోని అంశములను ఉత్తమమైన రీతిలో అర్థము చేసుకొనుటకు సమూహములోని సభ్యులు ప్రయత్నించుచుండగా ఒక శిక్షకునిగా మీకు మంచి, ఆరోగ్యకరమైన, క్రియాశీలక సంభాషణను అందించుట కొరకు ఒక పరికరమును అందించుట ఈ గైడ్ల యొక్క ఉద్దేశ్యమైయున్నది. చర్చా గైడులను మీరు ఏ విధముగా ఉపయోగించుటకు నిర్ణయించుకొనినను, మీ విద్యార్థులు మొదటి పేజీలో ఉన్న చర్చా ప్రశ్నలన్నిటికి జవాబిచ్చి, వాటిని గూర్చి చర్చించుటకు సిద్ధముగా ఉండునట్లు చూచుకోండి. దీనికి తోడు, వారు సందర్భ పరిశీలనను చదివి దానిని గూర్చి మాట్లాడుటకు సిద్ధముగా ఉంటే సహాయకరముగా ఉంటుంది. మీరు సమూహముగా కలుసుకొనుటకు ముందు వారు సందర్భ పరిశీలనలోని ప్రశ్నలకు జవాబులు ఇవ్వవలసిన అవసరము లేదు, ఎందుకంటే అవి ఒక సమూహముగా చర్చించుటకు ఉద్దేశించబడినవి.

సమూహ సంభాషణ మీద మరొక విషయము ఏమిటంటే, సమూహములో ఉన్న ప్రతి ఒక్కరు ఒకే విధముగా పాలుపంచుకొనునట్లు చూచుకొనుట శిక్షకునిగా మీ బాధ్యత అయ్యున్నది. కొందరు ఎక్కువ మాట్లాడతారు. మరికొందరు తక్కువ మాట్లాడతారు. ఇతరులు తమ అభిప్రాయములను స్పష్టముగా వ్యక్తపరచకుండా ఉండునట్లు ఒక వ్యక్తి సంభాషణని అధిగమించుచున్నట్లు మీకు అనిపిస్తే, పరిస్థితిని సరిచేయుటకు సాంస్కృతికముగా తగిన పనిని చేయుటకు మీరు సిద్ధపడియుండాలి. అదే సమయములో, మీ సమూహములో ఎక్కువమంది మౌనముగా ఉండుటకు ఇష్టపడి, ఇతరులకు మాట్లాడుటకు అవకాశం ఇచ్చుచున్నట్లయితే, సమూహముతో వారి ఆలోచనలను పంచుకొను ప్రోత్సాహమును మరియు స్వాతంత్ర్యమును వారికి ఇచ్చుటకు మీకు స్వాతంత్ర్యము ఉన్నది.

చివరి పరీక్ష

ప్రతి కోర్సు యొక్క ముగింపులో, కోర్సులోని పాఠములలో ఉన్న విషయములన్నిటిలో నుండి మేము ఒక 60 ప్రశ్నలు గల **చివరి పరీక్షను** చేర్చాము. క్విజ్ ల వలె, విద్యార్థులు తమ పరీక్షను "పూర్తిచేశారు" అని ఆన్లైన్ లో గుర్తించబడుటకు వారు కనీసం 80% మార్కులను సంపాదించాలి. క్విజ్ ల వలెనే, గ్రేడును సంపాదించుటకుగాను వారు ఎన్నిసార్లైనా పరీక్షను వ్రాయవచ్చుగాని, ప్రతి ప్రయత్నమునకు మధ్య కనీసం గంట గడువు ఉండాలి.